TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867




# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 145 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | గురువారం 31 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-




# కులగణనలో తెలంగాణను దేశానికే రోల్‌మోడల్‌గా మార్చాలి



**శాసనసభ / హైదరాబాద్ :** కులగణనలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్‌గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని స్పష్టం చేశారు. కులగణనపై గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న సీఎం..ప్రక్రియపై దిశా నిర్దేశం చేశారు.కుల గణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని రేవంత్ రెడ్డి సూచించారు.బాధ్యతగా పనిచేయాలని కష్టానికి తగిన ఫలితం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా పార్టీ క్షమించదని హెచ్చరించారు.



- గాంధీ కుటుంబం హామీ శిలాశాసనమేనని వ్యాఖ్య
- అందరూ కష్టపడితేనే తనకు ఈ బాధ్యత వచ్చిందన్న సీఎం
- కుల గణనపై అవగాహన సమావేశంలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ నుంచే మోదీపై యుద్ధం

మిగతా »»2లో

# 25 లక్షల దీపాలతో

## దేదీప్యమానంగా వెలిగిపోతున్న అయోధ్య రామాలయం..

2



## ఏం చేసినా ప్రతిపక్ష నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు

- బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు చెల్లిస్తోందన్న మంత్రి
- ఇబ్బంది ఉన్నా... మేనిఫెస్టోలో ప్రకటించని హామీలూ అమలు చేస్తున్నామన్న మంత్రి
- కులగణన చేపట్టాలని ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్న మంత్రి

2



## తెలంగాణలో మయోనైజ్‌పై నిషేధం

2



# పది నెలల్లో ఇచ్చినదాని కంటే లాక్కున్నదే ఎక్కువ...


3



**శాసనసభ / హైదరాబాద్ :** నమ్మి నానబోస్తే పుచ్చులు చేతికొచ్చినట్లు ఉంది రేవంత్ రెడ్డి పాలన ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 60ఏళ్ల సమైక్య పాలకుల కన్నా పది నెలల్లోనే అధిక రుణం..ఎవరి కోసం చేశారని ప్రశ్నించారు. పదేళ్లలో సాధించిన ప్రగతి కన్నా పది నెలలో ఏం సాధించిండ్రని ఈ అప్పులు చేశారని నిలదీశారు.మీ ఆరు గ్యారంటీలు అర్ధ గ్యారంటీలుగానే మిగిలి పోయాయని..అప్పులు మాత్రం ఆకాశాన్ని అంటు తున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కట్టినదాని కన్నా కూల్చిందే ఎక్కువ అని.. ఇచ్చిన దానికన్నా లాక్కున్నదే ఎక్కువ అని విమర్శించారు. అర్థం లేని అప్పులు.. ఎక్కే దిగే ఢిల్లీ ఫ్లైట్లు.. ఆదానీ ముందు పొర్లు దండాలు.. ఇదేగా మీ పది నెలల పాలన అని విమర్శించారు. పటిష్టమైన బంగారు రాష్ట్రాన్ని "చేతి"కి అందిస్తే..భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు.

# ఢిల్లీలో ఫైర్ క్రాకర్స్‌పై నిషేధం..

2



**ఢిల్లీ / శాసనసభ :** కాలుష్యం నుంచి ప్రజల్ని రక్షించేందుకు బాణాసంచాపై నిషేధం అవసరమని, ఇందులో హిందూ-ముస్లిం కోణం లేదని ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బుధవారం అన్నారు.దీపావళి రోజు ఫైర్ క్రాకర్స్ కాల్చకుండా దీపాలు, కొవ్వొత్తులను వెలిగించాలని కోరారు.

# మేం డబ్బాతో రెడీ.. మీరు,మీ నేతలు డ్రగ్స్ టెస్టుకు రావాలి..



**శాసనసభ / హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న చిల్లర రాజకీయాలతోనే తమ పంచాయితీ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తనను కూడా డ్రగ్స్ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేటీఆర్ మీద కూడా ఇదే కుట్ర చేసి విఫలమయ్యారని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌తో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి తన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు,ఎంపీలతో డ్రగ్స్ టెస్టుకు రావాలని సవాలు విసిరారు.మా ఎమ్మెల్యే అందరూ వెయిట్ చేస్తున్నారు.. ఇప్పటి వరకు మమ్మల్ని పిలవలేదు.. మేం డబ్బాలు పట్టుకుని రెడీగా ఉన్నామని తెలిపారు.


మిగతా »»2లో

# 'దీపం-2' పథకానికి

## రూ.2,684 కోట్లు మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం

- దీపావళి కానుకగా అమల్లోకి సూపర్ సిక్స్ ఉచిత సిలిండర్ల పథకం
- నిన్నటి నుంచి అమల్లోకి దీపం-2 పథకం
- 1వ తేదీన శ్రీకాకుళంలో పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం

మిగతా »»3లో



## దీపావళి సందర్భంగా వేల కోట్ల విలువైన బహుమతులు ఇవ్వనున్న ప్రధాని మోడీ

2



# రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం.. సచివాలయంలో సెక్యూరిటీ మార్పు..!



శాసనసభ / హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బందోబస్తు నిర్వహిస్తున్న సెక్యూరిటీ మార్చుతూ నిర్ణయం తీసుకుంది.ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. సచివాలయ భద్రత బాధ్యతలను (టీజీఎస్పీ) ప్రత్యేక పోలీస్ విభాగం స్థానం నుంచి టీజీఎస్పీఎఫ్‌కు మార్చారు.తెలంగాణలో ఏక్ స్టేట్-ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే.బెటాలియన్ కానిస్టేబుళ్ల నిరసనలతో ఇంటెలిజెన్స్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలోనే ఇంటెలిజెన్స్ హెచ్చరికల జారీ చేసింది. అందుకే సచివాలయంలో భద్రతను మార్చారు. ఇందుకు సంబంధించి అక్టోబర్ 30న రాష్ట్ర డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ ఇంటి వద్ద కూడా ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం బెటాలియన్ కానిస్టేబుళ్లకు మద్దతుగా వారి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. వద్దని ఉన్నతాధికారులు వారించినా వారు పట్టించుకోలేదు.ఆందోళనకు కారణమైన పలువురు టీజీఎస్పీ పోలీసులను సర్వీస్ నుంచి తొలగించింది. తొలగించిన వారిలో వారిలో మూడో బెటాలియన్ కు చెందిన కానిస్టేబుల్ రవి కుమార్, ఆరో బెటాలియన్ కు చెందిన కానిస్టేబుల్ భూషణ్ రావు, 12 వ బెటాలియన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్ ఎస్ కే షఫీ. 17వ బెటాలియన్ కు చెందిన ఏఆర్ఎస్సై సాయిరామ్, కానిస్టేబుళ్లు లక్ష్మీ నారాయణ, కరుణాకర్ రెడ్డి, వంశీ, అశోక్ , శ్రీనివాస్ ఉన్నారు. కొందరిని సస్పెండ్ కూడా చేశారు. 39 మందిని సస్పెండ్ చేశారు.దీంతో టీజీఎస్పీ పోలీసులు వెనక్కి తగ్గారు. టీజీఎస్పీ పోలీసులు విధుల్లో చేరినప్పుడే ఈ విభాగం గురించి వారికి తెలుసని.. నచ్చకపోతే అప్పుడే రావొద్దు కదా.. టీజీఎస్పీ గురించి తెలిసి.. చేరి ఇప్పుడు ఏక్ పోలీస్ విధానం అమలు చేయడం సాధ్యం కాదన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డిపై బల్మూరి వెంకట్ ఫైర్



శాసనసభ / హైదరాబాద్ : బీఆర్ఎస్ కి చెందిన ఓ ఆంబోతు ఏది పడితే అది మాట్లాడుతున్నాడంటూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శలు గుప్పించారు. కొకైన్ పాజిటివ్ వచ్చిన వ్యక్తి ఎవరు.?పార్టీలో ఏం జరిగింది అనేది పక్కదారి పట్టిస్తున్నారని, 10 యేళ్ల నుండి కేటీఆర్ సన్నిహితులు డ్రగ్స్ వాడుతుంటారు కాబట్టి.. ఆయనకు కూడా అలవాటు ఉందని ఆరోపణలు వచ్చాయన్నారు. విజయ్ మద్దూరు చానా దగ్గర వ్యక్తులు అని కేటీఆర్ అంటున్నాడని, నీ సన్నిహితులు కొకైన్ తీసుకుంటే దాని మీద మాట్లాడకుండా.. దారి తప్పిస్తున్నాడంటూ బల్మూరి వెంకట్ ఆరోపించారు. పాడి కౌశిక్ ది..నా స్థాయి కూడా కాదని, నా మీద 88 కేసులు ఉన్నాయి.. దొరలపై కొట్లాడితే కేసులు పెట్టారన్నారు, పాడి కౌశిక్ చరిత్ర ఏముంది..? ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ్ముడిగా పరిచయం ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ మోసం చేసి.. బీఆర్ఎస్‌లో చేరావని ఆయన వ్యాఖ్యానించారు.కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఎందుకు ఇవ్వలనుకున్నారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ వరంగల్ వస్తే%ణ% కార్యకర్తలను రాళ్ళతో కొట్టిన చరిత్ర నిది అని, రేవంత్ రెడ్డి తో పోల్చుకునే స్థాయా నీది కౌశిక్ అంటూ ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇష్టం వచ్చినట్టు పోస్టులు పెడుతున్నారని, నేను మొదలుపెడితే ఒక్కొక్కడి జీవితం అంతా సోషల్ మీడియా లో పెడతామని ఆయన అన్నారు. వారానికో నేత జీవితం బయట పెడతా అంటూ నిప్పులు చెరిగారు బల్మూరి వెంకట్. మా ఎంపీ అనిల్ అన్నకు విజ్ఞప్తి.. కౌశిక్ రెడ్డి నీ ఏదో ఒక సదర్ లో షో చేయించండి అని.. ఆంబోతు లెక్క బయట తిరుగుతున్నాడు అని బల్మూరి వెంకట్ వ్యాఖ్యానించారు.

## మేం డబ్బాతో రెడీ.. మీరు, మీ నేతలు డ్రగ్స్ టెస్టుకు రావాలి.. రేవంత్ రెడ్డికి పాడి కౌశిక్ రెడ్డి సవాలు

కేసీఆర్ పేరు లేకుండా చేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ పేరు తలచుకోకుండా నీ ఒక్క మీటింగ్ అన్నా అయ్యిందా అని ప్రశ్నించారు ఎవడో పెయింటర్ గోడల మీద రాసింది తుడిపేస్తే చెరిగేపోయే పేరు కాదని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెలకు అతుక్కుపోయిన పేరు కేసీఆర్ అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ఒక గొప్ప అవకాశం వచ్చిందని అన్నారు. దాన్ని వినియోగించుకుని ప్రజలకు మంచి చేయాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఒక్క వర్గమైనా సంతోషంగా ఉందా అని పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు.దేశంలోనే రైతులకు రూ.2లక్షల కోట్లు ఖర్చు పెట్టిన ఏకైక సీఎం కేసీఆర్ అని పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. పదేళ్ల క్రితం హైదరాబాద్ ఎలా ఉండేది? ఇప్పుడు ఎలా ఉంది అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. దేశంలోనే ఇలాంటి ముఖ్యమంత్రి లేడు అని విమర్శించారు.

### ఢిల్లీలో ఫైర్ క్రాకర్స్‌పై నిషేధం..హిందూ-ముస్లిం కోణం లేదు..

"మనం ఇతరులకు ఏదైనా ఉపకారం చేస్తున్నామని కాదు, మనం మనకు మేలు చేసుకుంటున్నాము. ఎందుకంటే పటాసులు కాల్చడం వల్ల కాలుష్యంతో బాధపడుతాము" అని అన్నారు.జనవరి 1, 2025 వరకు ఢిల్లీలోని అన్ని రకాల బాణాసంచా తయారీ, అమ్మకం, నిల్వ, పేల్చడంపై ఢిల్లీ ప్రభుత్వం నిషేధం విధించింది. ఢిల్లీ ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ గాలి (డిపిసిసి) ద్వారా ఆదేశాలు జారీ చేసింది. హిందువుల పండగని లక్ష్యంగా చేసుకుని బాణాసంచాపై నిషేధం విధించారని బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేసిన విమర్శలను ఢిల్లీ మాజీ సీఎం తోసిపుచ్చారు. ఇందులో హిందూ-ముస్లిం అంటూ ఏమీ లేదని, అందరికి ఊపిరి, ప్రాణం అవసరమని అన్నారు. కాలుష్యం కాకుండా దీపాలను వెలిగించాలని, క్రాకర్స్‌ని పేల్చడం మానుకోవాలనే సుప్రీంకోర్టు, హైకోర్టులు కూడా చెప్పాయని ఆయన గుర్తు చేశారు.

# తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్



శాసనసభ / హైదరాబాద్ : చెప్పినట్లుగానే దీపావళి పండగ సందర్భంగా ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 3.64 శాతం కరవు భత్యం పెంచుతూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.డీఏ పెంపు 2022 జులై ఒకటో తేదీ నుంచి వర్తిస్తుందని వెల్లడించింది. నవంబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపులు చేయనున్నారు.2022 జులై 1 నుంచి 2024, అక్టోబర్ 31 వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జయ చేయనున్నారు. 2025 మార్చి 31వ తేదీ లోపు పదవీ విరమణ చేసే ఉద్యోగులకు డీఏ బకాయిలు 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది.సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10 శాతం ప్రాన్ ఖాతాకు జమ చేస్తారు. 90 శాతం 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నారు. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేస్తారు. విశ్రాంత ఉద్యోగులకు డీఏ బకాయిలు 2025 జనవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.కాగా, గత కొన్ని రోజులుగా తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులు.. పెండింగ్‌లో ఉన్న డీఏ తోపాటు మెడికల్ బిల్లులు, ఈహెచ్ఎస్ స్కీమ్, లోక్‌సభ ఎన్నికల సమయంలో బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి పాత స్థానాల్లో పంపించడం, సీపీఎస్ రద్దు తదితర మొత్తం 50 సమస్యలపై ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఉద్యోగులతో చర్చలు జరిపింది.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామన్న ప్రభుత్వం.. అక్టోబర్ 26న జరిగిన కేబినెట్ భేటీలో గవర్నమెంట్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలోనే దీపావళి పండగ సందర్భంగా డీఏ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కేటీఆర్, హరీష్ రావు ప్రతి అంశం పట్ల రాజకీయం చేస్తున్నారు



శాసనసభ / హైదరాబాద్ : సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఖర్గే అగ్రనేతలందరూ మాట ఇచినట్టే కుల గణన చేస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఏ సామాజిక వర్గం ఎంత ఉన్నారో నిష్పత్తి ప్రకారం వివరాలు నమోదు చేస్తున్నామని, నవంబర్ 31 లోగా కులగణన ను రేవంత్ రెడ్డి చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. కులగణన దామాషా ప్రకారమే రాజకీయ పదవులు కూడా అందుబాటులో ఉంటాయని, కేటీఆర్ హరీష్ రావు ప్రతి అంశం పట్ల రాజకీయం చేస్తున్నారన్నారు. రాజకీయ లబ్దికోసం ఉన్నదాన్ని లేనట్టుగా లేని దాన్ని ఉన్నట్టుగా ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధిపొందుతున్నారని, మంత్రిగా ఉన్న నేనే మూసీ రివర్ బెల్ట్ లో ఉన్నాను ఏసీలో ఉన్న నాకే పరిసరాలు కంపు కొడుతుందన్నారు మంత్రి జూపల్లి. మూసీ పరివాహక ప్రాంతాల్లో దుర్భర జీవితం అనుభవిస్తున్న వాళ్ళు మంచి గాలి ఆస్వాదించవద్ద అని ఆయన అన్నారు. పది నెలల్లో 50 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించాం.. మీ హయాంలో డీఎస్సీ వేశారా అని ఆయన ప్రశ్నించారు.అన్నం ఉడికిందా లేదా అని చూడడానికి ఒక మెతుకు చాలు అని, ప్రభుత్వం మూడు నెలల్లో కూలుతుంది అంటూ బిఅరెస్ మాట్లాడిందన్నారు. ఆర్టీసీని మూసేసి అడుక్కుతినే స్థాయికి చేసాడు అది కేసీఆర్ నైజమన్నారు మంత్రి జూపల్లి. ధనిక రాష్ట్రం అంటూ బిఆర్ఎస్ నేతలు అంటున్నారు అప్పుల కుప్పల ఎందుకు మారిందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు బిఆర్ఎస్ పార్టీకి అంత ఫండ్ ఎక్కడి నుండి వచ్చాయన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీకి లేనన్ని నిధులు టిఆర్ఎస్ పార్టీకి అవినీతి అక్రమల మార్గంలోనే వచ్చాయని, బీఆర్ఎస్ కి కర్రుకాల్చి వాతపెట్టారు ఎంపీ ఎలక్షన్లో 0 సీట్లు వచ్చాయి అయినా బిఅరెస్ నేతల ప్రవర్తనలో మార్పు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు.

## రాహుల్ గాంధీ ఈ దేశానికి ఫ్యూచర్



శాసనసభ / హైదరాబాద్ : రాహుల్ గాంధీ ఈ దేశానికి ఫ్యూచర్ అని, ఎవరు ఎంత మందో.. వారికి అంత వాటా అని తేల్చాలని రాహూల్ గాంధీ ఆలోచన అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు.కుల గణన నిస్పక్ష పాతంగా నిర్వహిస్తామని, రాహుల్ గాంధీని పిలిచాం వస్తా అన్నారని ఆయన తెలిపారు. నవంబర్ 5 లేదంటే 6 వ తేది రాహుల్ గాంధీని పిలుస్తామని మహేష్ గౌడ్ తెలిపారు. హైకోర్టు సరిదిద్దుకోండి అంటే సరిదిద్దుకుంటామని, అన్ని వర్గాల వివరాలు బయటకు వస్తాయిన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన కి అనుగుణంగా సర్వే అని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చర్యలు లేవన్న ఫీలింగ్ ఉందని, చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వం మాదిరిగా తొందర పాటు చర్యలు ఉండవన్నారు. అచీ తూచి చర్యలు తీసుకుంటామన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కుగ, రాజకీయ, కుల గణనపై ఎలాంటి అనుమానాలు ఉన్నా గాంధీభవన్‌లో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సమాచారం ఇస్తాల గణన చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కులగణనపై సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. దీనికి పార్టీ సంపూర్ణంగా అండగా నిలబడి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నవంబర్ 2న 33 జిల్లాల్లో కులగణనపై డీసీసీ అధ్యక్షులు సమావేశాలు ఏర్పాటు చేసి పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. విద్య, ఉద్యోమన్నారు.

### దీపావళి సందర్భంగా వేల కోట్ల విలువైన బహుమతులు ఇవ్వనున్న ప్రధాని మోడీ

దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 30, 31 తేదీల్లో రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్‌లో పర్యటించనున్నారు. అక్టోబర్ 30న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన కేవడియాలో ఉంటారు.ఇక్కడ జరిగే జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రూ.284 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్ట్‌లు పర్యాటక అనుభవాన్ని మెరుగుపరచడం, యాక్సెసిబిలిటీని మెరుగుపరచడం ఇంకా ఈ ప్రాంతంలో స్థిరత్వ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.దీని తర్వాత, సాయంత్రం 6 గంటలకు 99వ కామన్ ఫౌండేషన్ కోర్సు అధికారులను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగిస్తారు. ఈ సంవత్సరం కార్యక్రమం సంబంధిత థీమ్ "స్వయం ఆధారిత, అభివృద్ధి చెందిన భారతదేశం కోసం రోడ్‌మ్యాప్". 99వ కామన్ ఫౌండేషన్ కోర్సు ఆరంభ్ 6.0లో భారతదేశంలోని 16 సివిల్ సర్వీసెస్, భూటాన్ కు చెందిన 3 సివిల్ సర్వీసెస్ నుండి 653 మంది ఆఫీసర్ ట్రైనీలు ఉన్నారు. దీపావళి రోజున అక్టోబర్ 31వ తేదీన జరిగే జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలకు ప్రధాని మోడీ హాజరుకానున్నారు. అక్కడ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. ప్రధాని మోడీ 'యూనిటీ డే' ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత యూనిటీ డే పరేడ్‌ను వీక్షిస్తారు. ఈ కవాతులో 9 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంతానికి చెందిన 16 పోలీసు కవాతు బృందాలు, 4 కేంద్ర సాయుధ పోలీసు బలగాలు,NCC, ఒక కవాతు బ్యాండ్ ఉంటాయి.సైన్యంతో పాటు పాఠశాల విద్యార్థులు కూడా వారా పైప్ బ్యాండ్ షోను ప్రదర్శించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ పర్యటనకు పూర్తి స్థాయిలో సన్నాహాలు చేశారు. ప్రధాని మోడీ కార్యక్రమాలు ఎక్కడ జరిగినా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నిన్న ఢిల్లీలో ఆరోగ్య రంగానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'చికిత్స కోసం ప్రజల ఇళ్లు, భూములు, నగలు అన్నీ అమ్మేసే కాలం ఉండేది. తీవ్ర అస్వస్థతకు గురైన వైద్యానికి అయ్యే ఖర్చు విని ఆ పేదవాడి ఆత్మ వణికిపోయింది. డబ్బు లేకపోవడంతో వైద్యం చేయించుకోలేని నిస్సహాయత, పేదరికం పేదవాడిని విడదీస్తుంది. ఈ నిస్సహాయతలో నేను నా పేద సోదరీమణులను చూడలేకపోయాను, అందుకే 'ఆయుష్మాన్ భారత్' పథకం పుట్టిందంటూ ఆయన ఉద్ఘాటించారు.ఇందులో భాగంగా పేదలకు రూ.5 లక్షల వరకు వైద్యం చేసే ఖర్చును ప్రభుత్వమే భరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలోని దాదాపు 4 కోట్ల మంది పేదలు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మూడో దఫాలో 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరినీ 'ఆయుష్మాన్ యోజన' కిందకు తీసుకువస్తామని ఎన్నికల సమయంలో నేను హామీ ఇచ్చానని.. ఆ హామీ నెరవేరుతోందని అన్నారు. ఇప్పుడు దేశంలోని 70 ఏళ్లు పైబడిన ప్రతి వృద్ధుడికి ఆసుపత్రిలో ఉచిత చికిత్స లభిస్తుంది. అటువంటి వృద్ధులకు ఆయుష్మాన్ వయ వందన కార్డు ఇవ్వబడుతుంది. ఈ పథకం ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఇంట్లోని పెద్దలకు ఆయుష్మాన్ వయ వందన కార్డు ఉంటే కుటుంబ ఖర్చులు తగ్గడమే కాకుండా ఆందోళనలు కూడా తగ్గుతాయని ఆయన అన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

## 25 లక్షల దీపాలతో దేదీప్యమానంగా వెలిగిపోతున్న అయోధ్య రామాలయం.. అద్భుత వీడియో ఇదిగో

దీపావళి పండగకు ముందు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయం దేదీప్యమానంగా వెలిగిపోతోంది. దీపోత్సవ వేడుకల్లో భాగంగా ఇవాళ (బుధవారం) ఏకంగా 25 లక్షల మట్టి ప్రమిదల్లో దీపాలను వెలిగించారు. గిన్నీస్ రికార్డు సృష్టించాలనే లక్ష్యంతో ఇంత పెద్ద సంఖ్యలో దీపాలను వెలిగించారు. దీపోత్సవం వేడుకలతో పవిత్ర అయోధ్య నగరం ఆధ్యాత్మిక, సాంప్రదాయ, సాంస్కృతిక శోభను సంతరించుకుంది. మయన్మార్, నేపాల్, థాయ్‌లాండ్, మలేషియా, కాంబోడియా, ఇండోనేషియా దేశాలకు చెందిన కళాకారులు పలు ఆకట్టుకునే ప్రదర్శనలు చేశారు. రామ్ లీలా ప్రదర్శనతో పాటు పలు ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.కాగా ఇవాళ (బుధవారం) తెల్లవారుజామున ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ దీపోత్సవ హారతిని స్వీకరించారు. కళాకారులు ప్రదర్శించిన రథాన్ని కూడా ఆయన లాగారు. కాగా అయోధ్యలో రామమందిరం ప్రాణప్రతిష్ఠ తర్వాత ఇదే తొలి దీపోత్సవం కావడంతో అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

### ఏం చేసినా ప్రతిపక్ష నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు

రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తూనే ఉన్నారని... అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతోందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో ప్రకటించని హామీలను కూడా అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో కులగణన చేపట్టాలని ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వాన్ని విమర్శించడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. వెనుకబడిన కులాలపై బీఆర్ఎస్‌కు ఏమాత్రం ప్రేమ లేదని మండిపడ్డారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బలహీన వర్గాలకు చెందిన నాయకుడే ఉన్నాడని వెల్లడించారు.

## కులగణనలో తెలంగాణను దేశానికే రోల్‌మోడల్‌గా మార్చాలి

నవంబర్ 31లోగా ప్రక్రియ పూర్తి చేసి భవిష్యత్తు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించాల్సి ఉందని స్పష్టం చేశారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదని అది మెగా హెల్త్ చెకప్ లాంటిదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన తెలంగాణను మోడల్ గా పరిగణనలోకి తీసుకునేలా డాక్యుమెంటును కేంద్రానికి పంపుతామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది బీసీ కులగణన కాదు.. సమగ్ర కులగణన అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు.**తెలంగాణ నుంచే మోదీపై యుద్ధం** నవంబర్ 31లోగా రాష్ట్రంలో కులగణన పూర్తి చేసి భవిష్యత్ యుద్ధానికి సిద్ధం కావాలని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కుల గణనపై తెలంగాణ మోడల్ రాహుల్ గాంధీని ప్రధానిని చేసేలా ఉంటుందని సీఎం రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచే ప్రధాని మోదీపై యుద్ధం ప్రకటించాలని అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన చేస్తామని సెప్టెంబర్ 17న తుక్కుగూడ సభలో సోనియాగాంధీ కూడా ప్రజలకు మాటిచ్చారని ప్రస్తావించారు. కుల గణనపై సమన్వయం చేసుకునేందుకు వీలుగా 33 జిల్లాలకు 33 మంది పరిశీలకులను నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు.

## తెలంగాణలో మయోనైజ్‌పై నిషేధం

తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆహార ప్రియులు ఎంతో ఇష్టంగా తినే మయోనైజ్‌పై నిషేధం విధించాలని నిర్ణయించింది.ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులతో సమీక్ష అనంతరం వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయనున్నారు. రాష్ట్రంలో హోటళ్లు, ఫుడ్‌స్టాళ్లలో తరచూ తనిఖీలు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. రాష్ట్రంలో కొత్తగా 3 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 5 మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. కల్తీ ఆహారం తీసుకొని పలువురు తీవ్ర అనారోగ్యం పాలవుతోన్న ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.మయోనైజ్‌ను ఎక్కువగా.. మండి బిర్యానీ, కబాబ్‌లు, పిజ్జాలు, బర్గర్లు, శాండ్‌విచ్‌లు, ఇతరత్రా ఆహార పదార్థాల్లో చెట్నీలా వేసుకుని తింటారు. ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలతో బల్దియా ఆహార కల్తీ నియంత్రణ విభాగం అప్రమత్తమైంది. ఎన్నిసార్లు చెప్పినా హోటళ్లు తీరు మార్చుకోవట్లేదంటూ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆ పదార్థాన్ని నిషేధించేందుకు అనుమతి కోరింది.**వరుస ఘటనలు..**బంజారాహిల్స్‌లోని నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరిశంకర్‌కాలనీలలో గత శుక్రవారం సంత జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన 'దిల్లీ హాట్ మోమోస్' దుకాణంలో విక్రయించిన మాంసాహార మోమోస్, వాటితోపాటు ఇచ్చిన మయోనైజ్, చట్నీని బస్తీకి చెందిన రేష్మబేగం, ఆమె పిల్లలు రుమ్షా, రఫియా తిన్నారు. అదేరోజు రాత్రి ముగ్గురికీ వాంతులు, విరేచనాలు అయ్యాయి. పిల్లలిద్దరినీ ఆసుపత్రిలో చేర్చగా తల్లి ఇంట్లోనే ఉంది. ఆదివారం రేష్మబేగం (31) పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలిస్తుండగా మధ్యలోనే మరణించింది.అల్వాల్‌లోని గ్రిల్ హౌజ్ హోటల్‌లో నాసిరకం మయోనైజ్‌ను తిన్న కొందరు యువకులు ఇటీవల ఆసుపత్రిపాలయ్యారు. వారం కిందట ఐదుగురు వాంతులు, విరేచనాలతో స్థానిక ఆసుపత్రిలో చేరడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఏడాది జనవరి 10న కూడా ఇలాంటి ఘటనే జరిగింది. అదే హోటల్‌లో షవర్మ తిన్న 20 మందికిపైగా యువకులు 3, 4 రోజులయ్యాక ఆసుపత్రుల్లో చేరాల్సి వచ్చింది. కొంతమందికి రక్త పరీక్షలు చేయగా.. హానికర సాల్మనెల్లా బాక్టీరియా ఉన్నట్లు వైద్యులు తేల్చారు. ఆ హోటల్‌లోని షవర్మ బాగోలేదని బల్దియాకు ఫిర్యాదులు అందాయి.సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్‌లోని ఓ హోటల్‌లో, టోలిచౌకి, చాంద్రాయణగుట్ట, కాటేదాన్, బంజారాహిల్స్‌లోని పలు హోటళ్లలోని షవర్మ, మండి బిర్యానీ, బర్గర్లపైనా బల్దియాకు వరుస ఫిర్యాదులు వచ్చాయి.. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లోని ప్రముఖ హోటళ్లు, పబ్బులు, బార్ అండ్ రెస్టారెంట్లలో జరిపిన తనిఖీల్లోనూ నాసిరకం మయోనైజ్‌ను గుర్తించారు. ఉడికించని పదార్థమైనందున .. మయోనైజ్‌లో హానికర బాక్టీరియా విపరీతంగా వృద్ధి చెందుతుంది. మయోనైజ్‌ను గుడ్డులోని పచ్చసొన, నిమ్మరసం, నూనె, ఉప్పుతో తయారు చేస్తారు.

# సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ - భీమనపల్లి సైదులు



**చండూర్ అక్టోబర్ 30 (శాసనసభ న్యూస్) :** మునుగోడు మండలంలోని ఉకోండి గ్రామ పంచాయతీ పరిధిలో మునుగోడు శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలి అని ప్రతి గ్రామానికీ పోయి ఇవ్వడం జరుగుతుంది. ఎమ్.ఎల్.ఎ. సహకారంతో మంజూరైన సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు వైద్య ఖర్చులు నిమిత్తం బోయపల్లి సైదమ్మ 22000/-, బోయపల్లి రూప 42000/- చెక్కులను అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నడింపల్లి యాదగిరి, మాజీ ఎంపీపీ మేడి నాగలక్ష్మి యాదగిరి,మాజీ సర్పంచ్ నిమ్మల స్వామి, మాదగోని రుషి గౌడ్, ఉపసర్పంచ్ యర్రమాద వెంకన్న,బోయపల్లి శంకర్,బోయపల్లీ సత్తయ్య,దొడ్డి భద్రయ్య, జాల యాదయ్య,బొడ్డుపల్లి లావణ్య,చందపాక యాదయ్య,నాయకులు పాల్గొనడం జరిగింది

# ఇబ్రహీంపట్నం ఆర్టీసీ బస్టాండ్ లో ఘనంగా దీపావళి వేడుకలు

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 30 :** ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నరసప్ప ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో ఉన్న బస్టాండ్ లో దీపావళి వేడుకలను బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు విద్యార్థినులు, మహిళలతో కలిసి దీపాలు వెలిగించి వేడుకలు జరుపుకున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు, ఆర్టీసీ ప్రయాణికులకు, మహిళలకు డిపో మేనేజర్ వెంకట నరసప్ప దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం బస్టాండ్ మేనేజర్ దుషాసన్, టీ 3 గణేష్, ఏడిసి సదానందం తదితరులు పాల్గొన్నారు.



# బాధితునికి ఎల్ ఓ సి అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి

**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 30 :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం జాపాల గ్రామానికి చెందిన నోముల కుమార్ తన కుమారుడి వైద్యం కోసం టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డిని సంప్రదించగా తెలంగాణ రాష్ట్ర రోడ్ల, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో 300000 లక్షల రూపాయల ఎల్ఓసి ని బుధవారం నాడు బాధ్యత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్ రెడ్డి, ఓరుగంటి మహేష్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# 'దీపం-2' పథకానికి రూ.2,684 కోట్లు మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం

సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. దీపం-2 పథకానికి రాష్ట్రం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6 హామీల్లో భాగంగా ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యాస్ సరఫరా చేసే పెట్రోలియం సంస్థలకు అందజేశారు.బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాక్ లో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందజేశారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అయ్యే రూ. 2,684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ప్రభుత్వం పెట్రోలియం సంస్థలకు చెక్కు అందజేసింది. రూ.2,684 కోట్ల మంజూరుకు అంగీకారం తెలుపుతూ, మొదటి విడతకు ఖర్చు అయ్యే రూ.894 కోట్లు పెట్రోలియం సంస్థలకు అందించింది. దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు అందించనుంది. ఏడాదికి మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్ధిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది. కేంద్రం ఇచ్చే రూ. 25ల రాయితీ పోను మిగిలిన రూ.876లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం అమలుకు ప్రతియేటా రూ. 2,684 కోట్లు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడనుంది. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు తెనాలి నుంచి వచ్చిన దీపం పథకం లబ్ధిదారు బాలమ్మ, ఏలూరు నుంచి వచ్చిన లబ్ధిదారు భవానీ, విజయవాడ నుంచి వచ్చిన లబ్ధిదారు మంగతాయారు, సివిల్ సప్లై శాఖ అధికారులు, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుల గణన పై శిక్షణ తరగతులు





**యాచారం శాసనసభ న్యూస్ ( అక్టోబర్ 30) :** యాచారం మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయం, చౌదర్పల్లి రైతు వేదిక ప్రాంగణంలో కుల గణనపై పంచాయతీ కార్యదర్శులకు, మండలాధికారులకు బుధవారం ఉదయం 10 గంటల నుండి 3 గంటల వరకు శిక్షణ తరగతులు రెండు బ్యాచ్లుగా నిర్వహించారు.స్థానిక ఎన్నికలతో పాటు మండలాభివృద్ధి, ప్రభుత్వం ప్రతిష్మాతకంగా చేపడుతున్న సమగ్ర కుల గణన సంబంధాలపై మాస్టర్ ట్రైన్ క్లిన్ పై అవగాహన కల్పించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఉపయోగకరంగా మారే సామాజికంగా, విద్య ,ఆర్థికంగా ఉద్యోగ, రాజకీయంగా కుల గణన సర్వేకు కసరత్తు చేస్తున్నారు. సర్వేకు సంబంధిత ఏమ్యూ నేటారులు, ప్లానింగ్ కు ప్రతి గ్రామంలో సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీ ఓ శ్రీలత, ఏ ఎస్ ఓ కవిత,మండల విద్యాధికారి పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయిభక్త ఐక్యవేదిక సమావేశం

**- సమావేశంలో పాల్గొన్న చింతపల్లి షిర్డీ సాయి సన్నిధి ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనుంజయ**



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 30 :** విశ్వవ్యాప్తంగా ఉన్న కోటానుకోట్ల షిర్డీ సాయి భక్తుల నమ్మకాన్ని, మనోభావాల్ని దెబ్బ తీసే విధంగా సామాజిక మాధ్యమాల ద్వారా జరుగుతున్న విషప్రదారాన్ని సమర్ధవంతంగా, ప్రామాణికంగా, శాస్త్రబద్ధంగా ఎదుర్కొనే సదుద్దేశ్యంతో ఏర్పడిన శ్రీ షిర్డీ సాయి భక్త ఐక్య వేదిక సమావేశం తేదీ. అక్టోబర్ 30 బుధవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్, దిల్ సుఖ్ నగర్ శ్రీ సాయిబాబా ఆలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. కమిటీ సభ్యులు గుండ మల్లయ్య, వి. నరసింహాగుప్త, బి.వి. శ్యాంకుమార్, మంచి కంటి ధనంజయ, పి.వి. సాయి, పోకల కృష్ణ, కె. సాయిబాబా, నారాయణ మున్నగు సాయి భక్తులు ప్రసంగించారు. ప్రముఖ ప్రవచకులు మైనంపాటి ప్రసాద్, శ్రీ సాయి శ్రీనివాస్ మావేశానికి హాజరైనారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సాయిబాబా దేవాలయాలను కలుపుకొని త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని, షిర్డీ సాయిబాబా పైన వ్యతిరేక శక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని, విద్వేష పూరిత ప్రకటనలను, శ్రీ సాయి భక్తుల విశ్వాసాలను, నమ్మకాలను కించపరుస్తున్న వారికి తగిన విధంగా సమాధానాలు చెప్తూ, దుష్ట శక్తులను సమర్ధవంతంగా ఎదురుకోగలమని ఐక్య వేదిక తెలియజేసింది. ఇందుకు సంబంధించిప్రభుత్వ సహకారాన్ని కూడా తీసుకోవాలని, అవసరమనుకుంటే చట్టపరంగా కూడా తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది. నవంబరులో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయాల సమావేశాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి, తగు కార్యాచరణ ప్రకటిస్తామని, శ్రీ సాయి భక్తఐక్యవేదిక సభ్యులు గుండ మల్లయ్య, మంచికటి ధనుంజయ తెలిపారు.

# ఇబ్రహీంపట్నం ఎంపీపీ ఎస్ లో బాలికలకు ఆత్మరక్షణకు కరాటే శిక్షణ







**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 30 :** ప్రస్తుత సమాజంలో బాలికలపై పలు రకాల వేధింపుల ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. కొందరు బాలికలు ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేస్తుండగా మరికొందరు వేధింపులను మౌనంగా భరిస్తూ, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఆగడాలు శ్రుతిమించినప్పుడు మనస్తాపానికి గురై బలవన్మరణాలకు పాల్పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితి నుంచి బాలికలు బయటపడేలా ప్రోత్సహించడంతో పాటు వారిలో ఆత్మస్థైర్యం పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆత్మరక్ష ప్రశిక్షణ్ పేరుతో ఎంపిక చేసిన పాఠశాలల్లో విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్యలో కరాటే, జూడో, కేట్ కరాటే, ఫైట్ కరాటే, నాన్ చాక్, ఆర్చరీ శిక్షణ, యోగ, సెల్ఫ్ డిఫెన్స్ తదితర శిక్షణ ఇప్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన బాలికలకే కరాటే శిక్షణ కల్పిస్తారు. ఈ పాఠశాలలో మూడు నెలల పాటుశిక్షణ ఇస్తారు. ఒక నెలకు శిక్షకుడికి రూ. 5 వేల చొప్పున గౌరవ వేతనాలు చెల్లిస్తారు. ఈ నేపద్యంలో ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ పాఠశాల లో బుధవారం నాడు ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్పర్సన్ కప్పర్ స్రవంతి చేతుల మీదుగా "ఆత్మరక్షణకు కరాటే శిక్షణ" ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ కప్పరి స్రవంతి మాట్లాడుతూ సమాజంలో ఎదురయ్యే అసాంఘిక ఘటనలను ఎదుర్కొనేందుకు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం "ఆత్మరక్షణ శిక్షణ" కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, బాలికలు సమాజంలో ఎటువంటి అసాంఘిక ఘటనలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలంటే ఇటువంటి స్వీయ రక్షణ బాలికలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిలో ఉన్న మెళకువలను నేర్చుకొని తమకు తాము రక్షణ పొందవచ్చని తెలియజేశారు.అదేవిధంగా పాఠశాలలోని మౌలిక వసతుల గురించి కూడా అడిగి తెలుసుకుని పాఠశాలకు అవసరమైన తరగతి గదులు, ఆటస్థలం ఏర్పాటుకై తమ వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు చైర్పర్సన్ స్రవంతిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్,కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు



**తుర్కయంజాల్, అక్టోబర్ 30(శాసన సభ ):** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలందరి కీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరిసంపదల రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానన్నారు. కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజల చీకట్లను చెరిపేసే దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని అన్నారు.అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలు, సిరి సంపదలు, సుఖ సంతోషాలను ప్రసాదించాలని కోరారు ఈ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలని అయన సూచించారు.

# నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు



**చింతపల్లి, శాసనసభ న్యూస్ అక్టోబర్ 30 :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే బాలు నాయక్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరిసంపదల రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానన్నారు. కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజల చీకట్లను చెరిపేసే దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని అన్నారు. ఈ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలని అయన సూచించారు.

# ఆలోచన

మనిషి దేశం గురించి ఆలోచిస్తాడు
విద్రోహమైన చర్యలకు పూనుతాడు
దేశభక్తి తాకట్టు పెడతాడు

మనిషి ప్రేమ గురుంచి ఆలోచిస్తాడు
ద్వేషాన్ని ఆరాధిస్తాడు
ప్రేమని తృణికరిస్తాడు

మనిషి చెట్ల గురించి ఆలోచిస్తాడు
తరువులను నరికేస్తాడు
అడవులను లేకుండా చేస్తాడు

మనిషి బాధల గురించి ఆలోచిస్తాడు
బాధలలో బంధీ అవుతాడు
బంధువులను దూరం చేసుకుంటాడు

మనిషి కష్టాల గురించి ఆలోచిస్తాడు
వక్రమార్గం పడతాడు
సుఖాల వేటలో చేరిపోతాడు

మనిషి దేవుడి గురించి ఆలోచిస్తాడు
శ్రమను మరుస్తాడు
దైవ దూషణ చేసేస్తాడు

మనిషి జీవితం గురించి ఆలోచిస్తాడు
వ్యసనాలలో మునుగుతాడు
జీవితాన్ని క్లిష్టం చేసుకుంటాడు

మనిషి దేని గురించి ఆలోచిస్తాడో
అక్కడే తప్పులు చేస్తాడు
సుఖఃదుఖాలకు పరులను నిందిస్తాడు

మనిషి అన్నింటా మంచికై ఆలోచిస్తాడు
కోన్ని మంచి పనులే ఆచరిస్తాడు

**డా.ఐ.చిదానందం**
**చరవాణి - 8801444335**

# పది నెలల్లో ఇచ్చినదాని కంటే లాక్కున్నదే ఎక్కువ.. రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ సెటైర్లు

328 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.75,118 కోట్ల అప్పు తెచ్చుకున్నది. రాష్ట్రం ఏర్పడే నాటికి రూ. 72,658 కోట్ల అప్పు తెలంగాణకు గత ప్రభుత్వాల నుంచి సంక్రమించిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన శ్వేతపత్రంలో వెల్లడించారు. వారి కంటే అధికంగా ఏడాది కూడా గడవకముందే రేవంత్‌రెడ్డి సర్కారు రూ.2,460 కోట్ల అప్పు అధికంగా చేసింది.ఒక్క ఆర్బీఐ నుంచే ఆగస్టు 13వ తేదీ నాటికి రూ.42,118 కోట్ల అప్పు చేసిన తెలంగాణ సర్కారు.. ఇలా ప్రతి నెలా రూ.5 వేల నుంచి 6 వేల కోట్ల విలువైన బాండ్ల వేలం ద్వారా ప్రభుత్వం అప్పులు తీసుకుంటున్నది. ఇవి కాకుండా వివిధ కార్పొరేషన్లు,స్వయం ప్రతిపత్తి సంస్థలకు ప్రభుత్వం అడ్డగోలుగా గ్యారంటీలు ఇస్తున్నది. అధికారంలోకి వచ్చిన ఎనిమిదిన్నర నెలల్లోనే రూ.25 వేల కోట్ల మేర గ్యారంటీలు ఇచ్చింది. ఈ అప్పులను కార్పొరేషన్లు రెండు విధాలుగా చెల్లిస్తాయి. మొదటిది.. పన్నులు, చార్జీల రూపంలో, రెండోది.. ప్రభుత్వమే ఈ మొత్తాన్ని చెల్లించడం. ఎలా చూసినా ప్రజలకే నష్టమని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు.

**బీఆర్ఎస్ కంటే చాలా ఎక్కువ**

నిరుడు రూ.52,576 కోట్లు అప్పు తీసుకుంటామని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2023-24 బడ్జెట్‌లో ప్రతిపాదించింది. ఈ ఏడాది రేవంత్‌రెడ్డి సర్కారు అప్పు పద్దు కింద రూ.62 వేల కోట్లు చూపించింది. ఈ ఏడాది రూ.62,012 కోట్లు రుణ సమీకరణ చేయనున్నట్టు బడ్జెట్‌లో ప్రతిపాదించారు. నిరుడుతో పోలిస్తే ఈ ఏడాది రాష్ట్ర అప్పు పద్దు రూ.10 వేల కోట్లు ఎక్కువ. బహిరంగ మార్కెట్‌లో రూ.57,112 కోట్లు, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.3,900 కోట్లు, ఇతర రుణాల రూపంలో రూ.1000 కోట్లు సమీకరించనున్నట్టు బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఎలాంటి విప్లవాత్మకమైన ప్రాజెక్టులు, పథకాలు చేపట్టకముందే, కనీసం ఏడాదిపాలన ముగియకముందే రికార్డు స్థాయిలో అప్పులు చేయడంపై ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
గురువారం 31 అక్టోబర్ - 2024

# సల్మాన్ ఖాన్‌కు బెదిరింపులు.. నిందితుడి అరెస్టు



ముంబయి: బాలీవుడ్ ప్రముఖ నటుడు సల్మాన్‌ఖాన్‌కు వరుస బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా బెదిరింపులకు పాల్పడిన నిందితుడిని ముంబయి పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.గుర్తుతెలియని ఓ వ్యక్తి నుంచి ముంబయి ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు సందేశం వచ్చింది. రూ. రెండు కోట్లు చెల్లించకపోతే.. నటుడిని చంపేస్తామని బెదిరించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని తాజాగా గుర్తించారు. ముంబయిలోని బాంద్రా ప్రాంతంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.కాగా.. కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో ఇప్పటికే పలుమార్లు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి సల్మాన్‌ఖాన్‌కు బెదిరింపులు ఎదురయ్యాయి. ముంబయిలోని ఆయన నివాస బాల్కానీపైకి కొందరు దుండగులు కాల్పులు జరపడం కలకలం సృష్టించింది. ఆయన స్నేహితుడు, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ ఇటీవల దారుణ హత్యకు గురయ్యారు. ఆయన్ను తామే హత్య చేసినట్లు బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. సల్మాన్‌కు సంబంధించిన వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ సిద్ధిఖీ కుమారుడి సహా పలువురికి బెదిరింపులు పంపించింది.

# నందమూరి రామ్‌కు ఎన్టీఆర్ ఆల్ ది బెస్ట్..



నందమూరి కుటుంబం నుంచి కొత్త హీరో ఇండస్ట్రీకి పరిచయం కానున్నారు. నందమూరి హరికృష్ణ మనవడు,జానకిరామ్ కుమారుడు..తారక రామారావు హీరోగా వై.వి.ఎస్.చౌదరి కొత్త సినిమాను తెరకెక్కించనున్న విషయం తెలిసిందే.'న్యూ టాలెంట్ రోర్స్' పతాకంపై ఆయన సతీమణి గీత ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా వైవిఎస్ చౌదరి ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి ఎన్టీఆర్‌ను పరిచయం చేశారు. దీంతో ఈ అప్‌కమింగ్ హీరోకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా జూనియర్ ఎన్టీఆర్ ఆల్ ది బెస్ట్ చెబుతూ పోస్ట్ చేశారు.'రామ్ సినీ ప్రపంచంలోకి నీ మొదటి అడుగుకు అభినందనలు. సినిమా ప్రపంచం నిన్ను ఆదరించడానికి ఎదురుచూస్తోంది. నువ్వు చేసే ప్రతి ప్రాజెక్ట్ విజయం సాధించాలని కోరుకుంటున్నా. ముత్తాత ఎన్టీఆర్, తాత హరికృష్ణ, నాన్న జానకిరామ్‌ల ప్రేమ, ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉంటాయి.నువ్వు ఉన్నత శిఖరాలకు చేరుకుంటావనే నమ్మకం ఉంది. నీ భవిష్యత్తు దేదీప్యమానంగా ఉండాలి మై బాయ్' – ఎన్టీఆర్ 'డియర్ రామ్.. నీకు శుభాకాంక్షలు. నువ్వు నీ తొలి సినిమాతోనే అందరూ గర్వపడేలా చేస్తావనే నమ్మకం ఉంది' – కల్యాణ్ రామ్ 'ఇక వాగ్దానం, ప్రతిజ్ఞ, ప్యాషన్.. సీనియర్ ఎన్టీఆర్ ఆశీస్సులతో నందమూరి తారక రామారావు ఇండియన్ సినిమాలోకి పవర్‌ఫుల్ ఎంట్రీ ఇస్తున్నారు' – వైవీఎస్ చౌదరి

# సీతమ్మ రోల్‌లో యాక్ట్ చేయడం నా అదృష్టం: సాయిపల్లవి



శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం 'అమరన్' . మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని రాజ్‌కుమార్ పెరియసామి తెరకెక్కించారు.గురువారం ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తాజాగా తెలుగు ప్రమోషన్స్‌లో పాల్గొన్నారు. 'అమరన్' విశేషాలతోపాటు తన తదుపరి ప్రాజెక్ట్‌ల గురించి తెలియజేశారు. మేజర్ ముకుంద్ కుటుంబాన్ని కలిసినప్పుడు తాను ఏవిధంగా ఫీలయ్యారో చెప్పారు."మేజర్ ముకుంద్ వరదరాజన్ కుటుంబాన్ని కలిశా. ఎన్నో విషయాలు అడిగి తెలుసుకున్నా. బాధగా ఉన్నప్పటికీ ఆ సమయంలో ఏమాత్రం కన్నీళ్లు పెట్టకూడదని నిర్ణయించుకున్నా. తమ బిడ్డ దేశం కోసం ప్రాణాలు అర్పించాడని వాళ్లు ఎంతో గర్వంగా చెప్పారు. ఇదే విషయాన్ని ముకుంద్ తండ్రి వరదరాజన్ ఎక్కడికి వెళ్లినా గర్వంగా చెబుతుంటారు. వాళ్లకి లోలోపల ఎంతో బాధ ఉంటుంది. కాకపోతే బయటకు చూపించరు. వాళ్ల గురించి ఎంత చెప్పినా తక్కువే" అని సాయిపల్లవి చెప్పారు. ఈ సినిమా అవకాశం వచ్చినప్పుడు.. నా పాత్ర ఎలా ఉంటుంది? ఎంత నిడివి ఉంటుంది? అని ఎక్కువగా ఆలోచించలేదు. ఇది నాకు చాలా ముఖ్యం అనుకున్నా అంతే అని తెలిపారు.అనంతరం ఆమె 'రామాయణ' గురించి మాట్లాడారు. "ఈ మూవీ గురించి ఇప్పుడే ఏమీ చెప్పలేను. కాంట్రాక్ట్ ఉంది. ప్రతి సినిమాలో నా వ్యక్తిగత ఎదుగుదల చూస్తుంటా. ఆయా కథల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటా. చిన్నప్పటి నుంచి వింటూ పెరిగిన కథల్లో రామాయణం ఒకటి. సీతమ్మ పాత్రలో నటించే అవకాశం రావడం నా భాగ్యం. భయాన్ని పక్కనపెట్టి.. సీతమ్మగా మారాలని నిర్ణయించుకున్నా. నటిగా కాకుండా భక్తురాలిగా ఆ రోల్ చేస్తున్నా" అని పేర్కొన్నారు. బాలీవుడ్ దర్శకుడు నితేశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా దీనిని తెరకెక్కిస్తున్నారు. శ్రీరాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ కనిపించనున్నారు. రావణుడిగా యశ్ నటిస్తున్నారు. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది.

# 'జై హనుమాన్' ఫస్ట్ లుక్ పోస్టర్ అవుట్




జాతీయ అవార్డు గెలుచుకున్న నటుడు రిషబ్ శెట్టి "కాంతర"లో తన ఆకర్షణీయమైన నటనకు పేరుగాంచాడు. దర్శకుడు ప్రశాంత్వర్మ రూపొందించిన పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ "హనుమాన్"కి సీక్వెల్ గా రూపొందుతున్న ఈ చిత్రంలో హనుమంతుడిగా పురాణ పాత్రను పోషించబోతున్నాడు. అల్లకల్లోలమైన కలియుగ్ నేపథ్యానికి వ్యతిరేకంగా సెట్ చేయబడిన ఈ చిత్రం హనుమంతుని అంతర్గత పోరాటాలు మరియు రామ్ పట్ల అతని అచంచలమైన నిబద్ధతతో లోతుగా సాగుతుంది. "జై హనుమాన్" విశ్వాసం మరియు అచంచలమైన అంకితభావం యొక్క కాలాతీత విలువలను హైలైట్ చేస్తూ నిశ్శబ్ద స్థితిస్థాపకతలో ఉన్న లోతైన బలాన్ని అన్వేషిస్తానని వాగ్దానం చేస్తుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ గణనీయమైన ప్రభావాన్ని చూపింది. ఈ చిత్రం యొక్క గ్రాండ్ విజన్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. షూట్ మరియు ఇతర తారాగణం గురించిన అప్‌డేట్‌లు త్వరలో వెల్లడి కానున్నాయి. ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లకు పేరుగాంచిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాని నిర్మిస్తుంది.

# ఎదిగే హక్కు ప్రతిఒక్కరికీ ఉంది: విశ్వక్‌సేన్



'క' ప్రీ రిలీజ్ వేడుకలో నటుడు కిరణ్ అబ్బవరం చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. తనపై వస్తోన్న ట్రోల్స్‌ను ఉద్దేశించి ఆయన అసహనం వ్యక్తంచేశారు.దీనిపై హీరో విశ్వక్‌సేన్ స్పందిస్తూ కిరణ్ అబ్బవరంకు మద్దతు తెలిపారు. "ఎదిగే హక్కు ప్రతిఒక్కరికి ఉంది. నీకు మరింత పవర్ చేకూరాలని ఆశిస్తున్నా. 'క' మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నా" అని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.కిరణ్ అబ్బవరం నటించిన తొలి పాన్ ఇండియా మూవీ 'క'. సుజిత్, సందీప్ సంయుక్తంగా తెరకెక్కించారు. నయన్ సారిక, తన్వీరామ్ కథానాయికలు. అక్టోబర్ 31న ఇది విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లో ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక జరిగింది. ఇందులో పాల్గొన్న కిరణ్.. తన కుటుంబ నేపథ్యం గురించి ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు. "నేను అవకాశం కోసం ఎవరినీ అడగలేదు. 'రాజా వారు రాణి గారు' చేశాను. తర్వాత 'ఎస్ఆర్ కల్యాణమండపం'లో అవకాశం వచ్చింది. ఆ సినిమా తరువాత నుంచి నాపై ఎన్నో ట్రోల్స్ వచ్చాయి. నాకు రాజకీయ నేపథ్యం ఉందని ఒకరు అంటారు.. మరొకరు మరోమాట అంటున్నారు. ఏంటి మీ ప్రాబ్లమ్?. కూలి పని చేసుకొనే కుటుంబం నుంచి ఈ స్థాయికి వచ్చాను. తెరపై మీకు సరిగ్గా కనిపించలేదంటే అందంగా లేక కాదు.. నిద్ర లేక అలా కనిపించా. నా గురించి ఒక సినిమాలో ట్రోల్స్ వేశారు. కనీసం చెప్పను కూడా లేదు. అలా ఎందుకు చేశారు. నేనేం అపకారం చేశా. 4 సంవత్సరాల నుంచి 8 సినిమాలు చేశాను. నేనేం ఫెయిల్యూర్ యాక్టర్‌ని కాదు" అన్నారు. ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. తెలుగుతోపాటు వివిధ భాషల్లో దీనిని విడుదల చేయాలని భావించినప్పటికీ..ఆ కారణంతోనే అనుకున్న తేదీకి తెలుగులో మాత్రమే విడుదల చేస్తున్నామన్నారు.



# గ్లామరస్‌గా సాక్షి మాలిక్

'సోను కి టిటు కి స్వీటీ' చిత్రంలోని బమ్ డిగ్గీ డిగ్గీ పాటలో కనిపించిన మోడల్ సాక్షి మాలిక్, ఆమె బోల్డ్ మరియు హాట్ వీడియో కోసం సోషల్ మీడియాలో చర్చలో ఉంది.ప్రస్తుతం, సాక్షి మాలిక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా కూల్ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో, సాక్షి మాలిక్ కెమెరా ముందు విభిన్న ఫోజులు కొట్టడం కనిపిస్తుంది.సాక్షి మాలిక్ యొక్క ఈ ఆకర్షణీయమైన అవతార్ సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. ఈ కొత్త లుక్‌కి అభిమానులు కూడా ఫిదా అయిపోయారు. సాక్షి తన కిల్లర్ పోజుతో అభిమానులను ఉర్రూతలూగించింది.సాక్షి మాలిక్ తన బోల్డ్ మరియు హాట్ లుక్స్ కోసం సోషల్ మీడియాలో నిరంతరం వెలుగులోకి వస్తుంది. సాక్షి మాలిక్ హాట్ ఫోటోలు కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నాయి.ప్రస్తుతం నటి విదేశాల్లో వెకేషన్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ ఫోటోలను సాక్షి తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. అభిమానులకు కూడా సాక్షి హాట్ లుక్స్ అంటే చాలా ఇష్టం.బాలీవుడ్ నటి మరియు మోడల్ సాక్షి మాలిక్ హాట్ ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతూనే ఉన్నాయి. నటి చాలా హాట్ గా కనిపిస్తోంది. ఈ కొత్త లుక్‌కి అభిమానులు ఫిదా అవుతున్నారు.

# ఆర్సీబీ రిటైన్ చేసుకునేది వీరినేనా? సోషల్ మీడియాలో హింట్ ఇచ్చిన ఫ్రాంచైజీ



ఐపీఎల్ ఫ్రాంఛైజీలు తాము రిటెన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను రేపటిలోగా (అక్టోబర్ 31) సమర్పించాల్సి ఉంది. ఇప్పటికే అన్ని ఫ్రాంఛైజీలు ఎవరిని అట్టిపెట్టుకోవాలనే దానిపై ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.కానీ, ఏ జట్టు కూడా రిటైన్ చేసుకునే ఆటగాళ్ల వివరాలను అధికారికంగా వెల్లడించలేదు. ఈ క్రమంలోనే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రస్తుతం తమ జట్టులో ఉన్న ప్రధాన ఆటగాళ్ల పేర్లతో కూడిన ఓ పజిల్‌ని సోషల్ మీడియాలో పోస్టు చేసింది. "మా రిటెన్షన్స్ రహస్యంగా ఉన్నాయి. ఈ ఆధారాలను అర్థం చేసుకుని కోడ్‌ను ఛేదించగలరా? మా మాస్టర్ ప్లాన్‌ని కనుక్కోండి!" అని హింట్ ఇచ్చేలా పజిల్‌ను అభిమానులతో పంచుకుంది. ఈ పజిల్‌లో విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, కామెరూన్ గ్రీన్, విల్ జాక్స్, మహ్మద్ సిరాజ్, యశ్ దయాళ్, రజత్ పటిదార్, అనుజ్ రావత్ పేర్లు ఉన్నాయి. బహుశా వీరిలో నుంచే కొంతమందిని ఆర్సీబీ రిటైన్ చేసుకోవచ్చు.ఒక్కో ఫ్రాంఛైజీ గరిష్ఠంగా ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవచ్చు. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) కార్డు ఉంటుంది. జట్టు దగ్గర ఉండే మొత్తం రూ.120 కోట్లు. కాగా.. అట్టిపెట్టుకున్న అయిదుగురి కోసం రూ.75 కోట్లు ఖర్చు పెట్టాల్సివుంటుంది. అట్టిపెట్టుకున్న మొదటి ఆటగాడికి ఫ్రాంఛైజీ రూ.18 కోట్లు ఇవ్వాలి. రెండో ఆటగాడికి రూ.14 కోట్లు, మూడో ఆటగాడికి రూ.11 కోట్లు చెల్లించాల్సివుంటుంది. ఫ్రాంఛైజీ నాలుగు, అయిదో ఆటగాణ్ని కూడా అట్టిపెట్టుకుంటే తిరిగి వరుసగా రూ.18 కోట్లు, రూ.14 కోట్లు ఇవ్వాల్సివుంటుంది. అన్‌క్యాప్డ్ ప్లేయర్‌కు రూ.4 కోట్లు చెల్లించాలి.

# 'రిషభ్ పంత్ వేలంలోకి వస్తే రూ.30 కోట్లు దక్కించుకుంటాడు'



ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలంలో నిర్వహించనున్న సంగతి తెలిసిందే. వేలానికి ముందు ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు.అక్టోబర్ 31లోపు ఫ్రాంఛైజీలు అట్టిపెట్టుకునే ఆటగాళ్ల వివరాలను సమర్పించాల్సి ఉంది. ఈ డెడ్‌లైన్ సమీపించినా ఇప్పటివరకు ఏ ఫ్రాంఛైజీ కూడా తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను అధికారికంగా ప్రకటించలేదు. అయితే, దిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషభ్ పంత్‌ను ఫ్రాంఛైజీ రిటైన్ చేసుకోకుండా మెగా వేలంలోకి వదిలేస్తే అతడిని దక్కించుకోవడానికి ఫ్రాంఛైజీలు పోటీపడతాయని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు."రిషభ్ పంత్ మెగా వేలానికి అందుబాటులో ఉండవచ్చని వినికిడి. అతను కీపర్-బ్యాటర్. టీ20ల్లో పంత్ గణాంకాలు బాగా లేవని, ఐపీఎల్‌లో ఒక్క సీజన్‌లో మాత్రమే సక్సెస్ అయ్యాడని, ముఖ్యంగా ఎక్కువ రన్స్ చేయలేదని చాలామంది అంటున్నారు. కానీ, పంత్ వేలంలోకి వస్తే భారీ ధరకు అమ్ముడవుతాడని రాతపూర్వకంగా హామీ ఇవ్వగలను. ఆర్సీబీకి ఒక వికెట్‌కీపర్, బ్యాటర్, కెప్టెన్ కూడా కావాలి. పంజాబ్, కోల్‌కతా, చెన్నై టీమ్‌లకు పంత్ అవసరం ఉంది. దిల్లీ అతడిని తిరిగి దక్కించుకోవాలంటే ఆర్‌టీఎం కార్డు అందుబాటులో ఉంటుంది. ఇషాన్ కిషన్‌ను వదులుకుంటే ముంబయికి కూడా పంత్ కావాలి. లఖ్‌నవూ నికోలస్ పూరన్‌ని రిటైన్ చేసుకున్నా పంత్‌పై ఎందుకు ఆసక్తి చూపదు? రాజస్థాన్, గుజరాత్‌తో పాటు అన్ని జట్లకు అతని అవసరం ఉంది. కాబట్టి రిషభ్ పంత్ వేలంలో భారీ ధర పలుకుతాడు. అతను రూ. 25-30 కోట్లు దక్కించుకుంటాడు" అని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు.

# లఖ్‌నవూ ఆఫర్‌ను తిరస్కరించిన కేఎల్ రాహుల్! ఆ స్టార్ ఆటగాళ్లకు కేకేఆర్ షాకిస్తుందా?



అక్టోబర్ 31 లోగా తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను సమర్పించాల్సి ఉంది. దీంతో ఏ ఏ ఆటగాళ్లను ఫ్రాంఛైజీలు రిటైన్ చేసుకుంటాయనే దానిపై అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ కేఎల్ రాహుల్‌ను టాప్ రిటెన్షన్‌గా తీసుకోవడానికి ఆసక్తి చూపిందట. కానీ, ఈ ఆఫర్‌ను అతడు తిరస్కరించినట్లు తెలుస్తోంది. వ్యక్తిగత, ప్రొఫెషనల్ కారణాలతో రాహుల్ లఖ్‌నవూను వీడాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ స్టార్ బ్యాటర్ వేలంలోకి వస్తే తీసుకోవడానికి నాలుగు ఫ్రాంఛైజీలు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది.సుదీర్ఘకాలంగా ఐపీఎల్‌లో ఆడిన అనుభవం ఉన్న రాహుల్‌ను తీసుకోవడానికి బెంగళూరు, చెన్నై, గుజరాత్, రాజస్థాన్ ఫ్రాంఛైజీలు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.రస్సెల్, శ్రేయస్, స్టార్క్‌కు షాక్ తప్పదా?కోల్‌కతా నైట్‌రైడర్స్ నలుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోనుందని సమాచారం. రింకు సింగ్, సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణాను అట్టిపెట్టుకోవడానికి ఆ ఫ్రాంఛైజీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ లెక్కన స్టార్ ఆటగాళ్లు గత సీజన్‌లో కెప్టెన్‌గా వ్యవహరించిన శ్రేయస్ అయ్యర్‌తోపాటు హిట్టర్ ఆండ్రీ రస్సెల్, పేసర్ మిచెల్ స్టార్క్‌ను కేకేఆర్ పక్కనపెట్టనట్లే. శ్రేయస్ సారథ్యంలో గతేడాది కోల్‌కతా ఛాంపియన్‌గా నిలిచింది. ఇక, గత సీజన్‌కు ముందు మినీవేలంలో మిచెల్ స్టార్క్‌ను కేకేఆర్ రికార్డు స్థాయిలో రూ.24.75 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ రిటెన్షన్ రూల్స్ ఇలా..ఒక్కో ఫ్రాంఛైజీ గరిష్ఠంగా ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవచ్చు. జట్టు దగ్గర ఉండే మొత్తం రూ.120 కోట్లు. కాగా.. అట్టిపెట్టుకున్న అయిదుగురి కోసం రూ.75 కోట్లు ఖర్చు పెట్టాల్సివుంటుంది. అట్టిపెట్టుకున్న మొదటి ఆటగాడికి ఫ్రాంఛైజీ రూ.18 కోట్లు ఇవ్వాలి. రెండో ఆటగాడికి రూ.14 కోట్లు, మూడో ఆటగాడికి రూ.11 కోట్లు చెల్లించాల్సివుంటుంది. ఫ్రాంఛైజీ నాలుగు, అయిదో ఆటగాణ్ని కూడా అట్టిపెట్టుకుంటే తిరిగి వరుసగా రూ.18 కోట్లు, రూ.14 కోట్లు ఇవ్వాల్సివుంటుంది. అన్‌క్యాప్డ్ ప్లేయర్‌కు రూ.4 కోట్లు చెల్లించాలి.అన్‌క్యాప్డ్ ప్లేయర్ అంటే?ఏ భారత ఆటగాడైనా ఐపీఎల్ సీజన్‌కు ముందు అయిదేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ తుది ఎలెవన్ (టెస్టు, వన్డే, టీ20)లో ఆడకపోతే లేదా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కలిగి ఉండకపోతే.. అతడు అన్‌క్యాప్డ్ ఆటగాడవుతాడు. ఈ నిబంధన భారత ఆటగాళ్లకు మాత్రమే వర్తిస్తుంది.




తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| గురువారం 31 అక్టోబర్ - 2024 || పేజీలు : 4

# దీపావళి ఎంత కాంతిని ఇస్తుందో..... వికటిస్తే అంతే చీకటిని మిగుల్చుతుందిలి

## దీపావళి వేడుకలలో బాణాసంచాపై ప్రత్యేక కథనం

**- బాణాసంచా విక్రయదారులు తప్పనిసరి నియమాలు పాటించాలి.**

**- టపాసులతో ప్రయోగాలు చేయకూడదు.**

**- బాణాసంచా కాల్చేటప్పుడు పిల్లలను పెద్దవారి పరిరక్షణలో ఉంచాలి.**

**- ఫస్ట్ ఎయిడ్ కిట్, బకెట్లతో నీళ్లు, ఉంచుకోవాలి.**

**- అత్యవసరమైతే టోల్ ఫ్రీ నెంబర్లు ఫైర్ ఇంజన్ 101, అంబులెన్స్ 108 తప్పక గుర్తుంచుకోవాలి.**

**తెలంగాణ శాసనసభ న్యూస్ స్టేట్ నెట్వర్క్ ఇంచార్జ్ అక్టోబర్ 30 :** చిన్న పెద్ద తేడా లేకుండా ఇంటిల్లిపాది ఆస్వాదించే ఆనందాల వేడుక దీపావళి పండుగ. అందరూ బాణాసంచాకాల్చి దీపావళి పండుగను ఆనందంగా జరుపుకుంటారు. చిన్నారుల పక్కనే ఉండి కాకర పువ్వొత్తులు, చిచ్చుబుడ్లు భూచక్రాలు లాంటి వాటిని కాల్చడంలో తల్లిదండ్రులు ఇంట్లో పెద్దవాళ్లు సహాయం చేస్తుంటారు తగు జాగ్రత్తలు చెబుతూ హెచ్చరిస్తూ వారి ఆనందాన్ని కుటుంబ సభ్యులు ఆస్వాదిస్తుంటారు. ఇంకా యువతీ యువకులు అయితే లక్ష్మీ బాంబులు పెద్ద పెద్ద క్రాకర్స్ కాల్చుతూ పోటాపోటీగా సంబరాలు జరుపుకుంటారు. ఈ క్రమంలో టపాసులు పేల్చేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలంటూ నిపుణులు చెబుతున్నారు. అప్రమత్తతతోనే ఆనంద దీపావళి జరుపుకోవాలని అందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అటు బాణాసంచా విక్రేతలకు ఇటు ప్రజలకు విన్నపం.








దీపావళి ఉత్సవాల వేళ వేడుకలలో భాగంగా ప్రమాదాలేవీ జరగకుండా కేవలం వేడుకల సంబరాలు పొందేందుకు కొన్ని జాగ్రత్తలు ప్రజలందరూ పాటించాలి. మరీ ముఖ్యంగా పిల్లలు, పెద్దలు కళ్లూ, ఒళ్లూ, చెవులూ... విషయంలో ఎలాంటి సాధారణ జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపేదే ఈ దీపావళి కథనం.

దీపావళి బాణాసంచా వల్ల దేహంపై ప్రధానంగా దుష్ప్రభావం చూపే ముఖ్యమైన మూడు అంశాలు శబ్దం, పొగ, రసాయనాలు. అప్పుడే పుట్టిన చిన్నారులు, చిన్నపిల్లలు, గర్భిణులు, వృద్ధులపై వీటి ప్రభావం మరింత ఎక్కువ. వీటిలో శబ్దం వల్ల ప్రధానంగా చెవులు దెబ్బతింటాయి. చెవుల విషయంలో రక్షణ పొందడం ఎలాగో చూద్దాం. కొన్ని టపాకాయల శబ్దం 100-120 డెసిబుల్స్ వరకు ఉంటుంది. కానీ మన చెవి కేవలం 7 డెసిబుల్స్ శబ్దాన్ని మాత్రమే హాయిగా వినగలుగుతుంది. ఆ పైన పెరిగే ప్రతి డెసిబుల్ కూడా చెవిని ఇబ్బంది పెడుతుంది. కాబట్టి చెవులను రక్షించుకోడానికి 'ఇయర్ ప్లగ్స్' కొంతమేరకు అనువైనవి వాడడం మంచిది. పెద్ద శబ్దాలతో పేలిపోయే టపాకాయలు కాకుండా చాలా తక్కువ శబ్దంతో పూలలాంటి వెలుగులు కురిపించే చిచ్చుబుడ్లు, కాకరపూవత్తులు, పెన్సిళ్లు, భూచక్రాల వంటివి కాల్చడం మంచిది.చాలా ఎక్కువ తీక్షణమైన వెలుగు, దానితోపాటు వెలువడే వేడిమి, మంట... ఈ మూడు అంశాలతో కళ్లు ప్రభావితమయ్యే అవకాశం ఉంటుంది. బాణాసంచాలోని రసాయనాలతో కళ్లు పరోక్షంగా ప్రభావితం కావచ్చు. సల్ఫర్, గన్ పౌడర్ లాంటి రసాయనాల ప్రభావం వల్ల కళ్ల నుంచి నీళ్లు కారడం, కళ్ల మంటలు, దురద వంటి ప్రభావాలు కలగవచ్చు.

**ప్రమాద నివారణ, నష్టాలను తగ్గించుకోవడం ఎలా..?**

బాణాసంచా కాల్చగానే వేడిమి తగలకుండా వీలైనంత దూరంగా వెళ్లాలి. కాలనివి, పేలనివి బాణాసంచాపై ఒంగి చూడటం మంచిది కాదు.

కంటికి రక్షణగా ప్లెయిన్ గాగుల్స్ వాడటం మంచిది. ప్రమాదవశాత్తు కంటికి ఏదైనా గాయం అయినప్పుడు ఒక కన్ను మూసి, ప్రమాదానికి గురైన కంటి చూపును స్వయంగా పరీక్షించి చూసుకోవాలి. ఏమాత్రం తేడా ఉన్నా వెంటనే కంటి డాక్టర్ను సంప్రదించాలి.బాణాసంచాని కిచెన్, పొయ్యి ఉన్న ప్రాంతాల్లో ఉంచకూడదు.

బాణాసంచా కాల్చే సమయంలో వదులైన దుస్తులు ధరిస్తే, అవి వేలాడుతూ మంట అంటుకొనే ప్రమాదం ఉంది. అందుకే కొద్దిగా బిగుతైన బట్టలే వేసుకోవాలి.

బాణాసంచా కాల్చే సమయంలో టపాకాయకు వీలైనంత దూరంగా ఉండడం మంచిది. దూరం పెరిగే కొద్దీ చర్మానికి నేరుగా తాకే మంట, వేడిమి తాకే ప్రభావమూ తగ్గుతుంది.


బాణాసంచా కాల్చే సమయం లో ముందుజాగ్రత్తగా రెండు బక్కెట్లు నీళ్లు పక్కనే ఉంచుకోవాలి. చర్మం కాలితే కంగారు పడకుండా తొలుత గాయంపై నీళ్లు ధారగా పడేలా కడగాలి. మంట తగ్గేవరకు అలా కడిగి అప్పుడు డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లాలి. గాయాన్ని కడగడానికి గది ఉష్ణోగ్రతతో ఉన్న మామూలు నీళ్ల (ప్లెయిన్ వాటర్)ను వాడాలి. ఐస్ వాటర్ మంచిది కాదు. కాలడం వల్ల అయిన గాయాన్ని ఎట్టి పరిస్థితుల్లో రుద్దకూడదు. డాక్టర్ దగ్గరికి వెళ్లేవరకు గాయాల్ని తడిగుడ్డతో కప్పి ఉంచవచ్చు.

కాలిన తీవ్రత చాలా ఎక్కువగా ఉన్న సమయాల్లో చేతుల వేళ్ళు, కాళ్ల వేళ్ళ ఒకదానితో ఒకటి అంటుకుపోయే ప్రమాదం ఉంటుంది. అలాంటప్పుడు వాటి మధ్య తడిగుడ్డ ఉంచి డాక్టర్ దగ్గరికి తీసుకుపోవాలి.

కాలిన గాయాలు తీవ్రమైతే బాధితులకు ఒక్కోసారి శ్వాస సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది.

అలాంటప్పుడు కంగారు పడకుండా వీలైనంత త్వరగా డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లాలి.

బాణాసంచా ఎప్పుడూ ఆరుబయటే కాల్చాలి. ఇంటి కారిడార్లలో, ఇంటి లోపలా, టెర్రెస్పైన కాల్చకూడదు. పేలే బాణాసంచాను డబ్బాలు, పెట్టెలతో పాటు... మరింత శబ్దం కోసం కుండల్లో, తేలికపాటి రేకు డబ్బాల్లో, గాజు వస్తువుల్లో ఉంచి అస్సలు కాల్చకూడదు. అవి పేలిపోయినప్పుడు వేగంగా విరజిమ్మినట్టుగా విస్తరించే పెంకుల వల్ల చర్మం, కళ్లూ తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉంది.చిన్న పిల్లలను ఎత్తుకొని బాణాసంచా అస్సలు కాల్చకూడదు. పెద్దవాళ్ల సహాయం లేకుండా చిన్నపిల్లలు వాళ్లంతట వాళ్లే కాల్చడం సరికాదు. పిల్లలు కాలుస్తున్నప్పుడు పెద్దలు పక్కనే ఉండి, జాగ్రత్తగా వారిని చూసుకోవాలి. అత్యవసరమైతే ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్ ఫైర్ ఇంజన్ 101, అంబులెన్స్ 108 నెంబర్లు గుర్తుంచుకోవడం మంచిది. పైన పేర్కొన్న జాగ్రత్తలతో మన పండగ... మరింత సురక్షితంగా మారి పూర్తిగా'సేఫ్ దీపావళి' అవుతుందని మనందరమూ గుర్తుపెట్టుకోవాలి. దీపావళి పండుగ మన కుటుంబంలో విషాదం నింపకూడదు ఆనందం వెల్లి విరియాలని ప్రతి ఒక్కరూ మరవకూడదు.



## "స్కాలర్షిప్ ప్రభుత్వం బిక్ష కాదు - విద్యార్థుల హక్కు"

### - ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ





**ఇబ్రహీంపట్నం, శాసనసభ నియోజకవర్గానికి అక్టోబర్ 30 :** పెండింగ్ లో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని,ఎబివిపి వీరపట్నం జిల్లా ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారినా ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని, పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువుల కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని, గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.7800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుందని ఆరోపించారు. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 7800 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుందన్నారు.విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ కందడి శ్రీరామ్, విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్, జిల్లా కన్వీనర్ దొంతగోనిన శివకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యంశెట్టి జగదీశ్, వీరపట్నం నగర కార్యదర్శి రుద్రపాల మహేందర్, నవీన్, పవన్, చరణ్, ఆదర్శ్, శివ, కార్తీక్, రాజేష్, రాఘవేంద్ర, ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధరలను అదుపు చేయడంలో , మోడీ ప్రభుత్వం వైఫల్యం.

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 30 :** నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేదలపై , భారాలు మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామంలో బుధవారం నాడు జరిగిన గ్రామ శాఖ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ప్రపంచ మార్కెట్లో డీజిల్ ,పెట్రోల్, గ్యాస్, క్రూడాయిల్ ధరలు తగ్గినా భారతదేశంలో తగ్గించడం లేదని ప్రపంచ మార్కెట్లో ఆయిల్ ధరలు తగ్గిన నేపథ్యంలో భారత దేశంలో కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు. మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా ప్రభుత్వ రంగ సంస్థలు మూతబడుతూ నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందని అన్నారు .మత రాజకీయాలతో పదేండ్ల కాలం మోడీ ప్రభుత్వం తమ పబ్బం గడుపుకోవడం కోసం మతం పేరుతో కలిసి ఉన్నపేద ప్రజల మధ్యన చిచ్చుపెట్టి అధికారాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు.నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసే శ్రీశైలం సొరంగ మార్గం డిండి ఎత్తిపోతల పథకాలకు గత ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించకపోవడం వలన ప్రాజెక్టుల పనులు నత్తనడకన సాగుతున్నాయని ముఖ్యంగా సొరంగ మార్గం ఇంకా 10 కిలోమీటర్లు మిగిలే ఉన్నదని, అలాగే ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాలేదని గత టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం మూలంగా జిల్లా ప్రజలకు జిల్లాకు తీవ్రమైన అన్యాయం జరిగిందని తెలిపారు .నాగార్జున సాగర్ ఎడమ కాలుతో పాటు డిస్ట్రిబ్యూటర్లు లిఫ్టులు మరమత్తులు చేయుటకు మూసి ప్రాజెక్టులో పుడిక తీసి కుడిఎడమ కాలువల రిపేరు ఆధునికరణకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలని అలాగే యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారంతో పాటు కుటుంబం లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని లేనిచో ప్రజల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ మహసభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు,గ్రామ కార్యదర్శి పోలే యాదయ్య, పెద్దయ్య,జంగయ్య,అమృత చారి,బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలునాయక్



**దేవరకొండ అక్టోబర్ 30 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను బుధవారం పంపిణీ చేసి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి క్షేమం గురించి ఆలోచిస్తుంది. కల్లుగీత కార్మికుల భద్రత, ఆరోగ్యం, క్షేమం అన్నింటిని పరిగణలోకి తీసుకొని కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నాం.గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. చెట్లపై నుండి గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం కిట్లు అందించడం జరుగుతోందని చెప్పారు. ఈ కిట్ కార్మికులకు ప్రాథమిక రక్షణను అందిస్తూ, ప్రమాదాల కారణంగా గాయపడకుండా ఉండేందుకు దోహదం చేస్తుందని తెలిపారు. గౌడ కులస్తులకు ప్రభుత్వ పక్షాన పెన్షన్లు, ప్రమాదాల సమయంలో పరిహారం అందించడానికి చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వానికి అధికారం చేపట్టే సమయంలో ఆర్థికంగా క్లిష్టపరిస్థితుల్లో ఉన్న సంక్షేమం పైన ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, PACs చైర్మన్ జాల నర్సింహా రెడ్డి, డాక్టర్ వేణుధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి,మాజి ఎంపీపీ జాని యాదవ్,మాజి జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, గోవింద్, మాజి జడ్పీటీసీ బుజ్జి లచ్చీరాం నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,కృష్ణయ్య, సీనియర్ నాయకులు తిప్పర్తి రూక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్,శీరందాస్ కృష్ణయ్య,మాజి సర్పంచులు పాప నాయక్, దొండేటి మల్లా రెడ్డి,రాజు నాయక్,రంగయ్య గౌడ్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, జైపాల్ నాయక్,అశోక్, లక్ష్మణ్, రమేష్ నాయక్,బాబు రామ్ నాయక్, శుభాస్ నాయక్, ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్,ఎస్ఐ నరసింహా,సంజీవ, బీసీ వేల్ఫేర్ అఫిసర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేయాలనే ఆలోచన అభినందనీయం





**- గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు 11వ నెల నిత్యావసర సరుకుల పంపిణీ**

**- గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం**

**- ఎస్సై వెంకన్న గౌడ్.**

**చండూర్ అక్టోబర్ 30 (శాసనసభ న్యూస్):** రెండు సంవత్సరాల వరకు ప్రతినెల 22 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించి, నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం దీపావళి పండుగను పురస్కరించుకొని రెండు రోజులు ముందుగానే బుధవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు పదకొండవ నెల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఎస్సై వెంకన్న గౌడ్ హాజరై మాట్లాడుతూ డాక్టర్ కోడి శ్రీనివాసులు చండూరు మున్సిపాలిటీకి ఆదర్శవంతమైన వ్యక్తి అని, సమాజంలో డబ్బులు ఉన్న వారందరూ సేవ చేయరని, సేవ చేయాలనే ఆలోచన డాక్టర్ కోడి శ్రీనివాసులు రావడం అభినందనీయమని, నిరుపేదలకు ఆయన చేసిన సేవ ఎంతో గొప్పదని ఆయన సేవలను కొనియాడారు. ఏ ఆసరా లేని నిరుపేదలను చూస్తుంటే మనసు కలచివేస్తుందని, వీరికి త్వరలోనే నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ మంచి కార్యక్రమం చేస్తానని తెలిపారు. గాంధీజీ ఫౌండేషన్ ద్వారా ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, కోడి ప్రీతి, కోడి శృతి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ
గురువారం 31 అక్టోబర్ - 2024

# సన్ షైన్ పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు







**చండూర్ అక్టోబర్ 30 (శాసనసభ న్యూస్):** దీపావళి పండుగ సందర్భంగా స్థానిక సన్ షైన్ పాఠశాలలో పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థినిలు స్వయంగా తయారు చేసిన మట్టి ప్రమిదలతో దీపాలను వెలిగించి వాటి గొప్పతనాన్ని తెలియజేస్తూ ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా చిన్నారి విద్యార్థులు హ్యాపీ దీపావళి అక్షరమాల ఆకారంలో కూర్చొని అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ దీపావళి పండుగ అనేది సత్యభామ నరకాసురుని వధించి ప్రజలకు మంచి చేకూర్చిన సందర్భంగా జరుపుకుంటారని, దీపాలు వెలిగించడం ద్వారా చీకటిని తొలగించి ప్రజల జీవితాల్లో వెలుగు నింప వచ్చని అన్నారు. ఎంత గొప్ప కార్యక్రమమైనా చిరు దీపాన్ని వెలిగించి ప్రారంభించడం ద్వారా దీపం యొక్క గొప్పతనాన్ని మనం గుర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోడి సుష్మ,ప్రిన్సిపాల్ రవికాంత్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన గాంధీజీ విద్యార్థులను అభినందించిన ఎస్.ఐ. వెంకన్న గౌడ్



**చండూర్ అక్టోబర్ 30 (శాసనసభ న్యూస్) :** ఉమ్మడి నల్గొండ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్.జి.ఎఫ్.) ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ -14 ,అండర్ -17 కరాటే జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో చండూరు మున్సిపాలిటీకి చెందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికై, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నారు. కరాటే మాస్టర్ శ్రీధర్ సాగర్ శిక్షణలో శిక్షణ పొందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు అండర్ -14 లో సి. హెచ్. విష్ణు, ఎం. చక్రధర్ అండర్ -17 లో ఎం. శ్రీనిధి జిల్లా కరాటే జట్టుకు ఎంపికయ్యారు. నవంబర్ 2, 3, 4 తేదీలలో సంగారెడ్డి లో జరగనున్న రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ టోర్నమెంట్లో పాల్గొననున్నారు. అలాగే వి. ఐశ్వర్య, ఎన్.గోపిలతలు సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఐదుగురు విద్యార్థులను స్థానిక ఎస్.ఐ. వెంకన్న గౌడ్ ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. వెంకన్న గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పాల్గొని గెలుపొంది తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. విద్యతో పాటు విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్న గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓ టీవీ ఛానల్ దుష్ప్రచారంపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

## - ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు నందకిషోర్



**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 30 :** ఆదిబట్ల పోలీస్ స్టేషన్ లో డిజి టీవీ ట్విటర్ పేజీ యాజమాన్యం పై ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కు ఎయిడ్స్ ఉందని అబద్ధపు వార్తలు పోస్ట్ చేయడం వల్ల ఎమ్మెల్సీ, ఎంపీ ఇమేజ్ ను డామేజ్ చేయాలని అబద్ధపు వార్తలు పోస్ట్ చేసిన డిజి టీవీ ట్విటర్ పేజీ యాజమాన్యం పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజి అధ్యక్షులు, ఎన్ఎస్ యు ఐ రంగారెడ్డి జిల్లా నాయకులు నందకిషోర్ ఏసీపీ రాజు సమక్షంలో ఆదిబట్ల సి ఐ రాఘవేందర్ రెడ్డికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యు ఐ నాయకులు అయన్, హర్ష, సాహిల్, నిశాంత్, మధు,వినయ్,రవితేజ,ప్రణవ్,నన్నీ,విష్ణు,శరత్ తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకంటి బుచ్చమ్మ మృతి బాధాకరం : మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ అక్టోబర్ 30 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి నకిరేకంటి బుచ్చమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలో ఆమె మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బుచ్చమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ PACS చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, పల్స వెంకటయ్య,అరెకంటి రాములు,కేతావత్ రవీందర్,కుంభం నరేష్,పంబలి అంజయ్య, వెంకటయ్య,తదితరులు ఉన్నారు.

# బొమ్మ కంటి బిక్షమయ్య కుటుంబాన్ని ఆదుకోవా 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి



**చండూరు అక్టోబర్ 30(శాసనసభ న్యూస్) :** చండూరు మున్సిపాలిటీలో వాటర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న బొమ్మ కంటి బిక్షమయ్య (55) మంగళవారం స్థానిక మున్సిపల్ కేంద్రంలో గెట్ టు వాల్ సరిచేస్తున్న క్రమంలో గుంతలో పడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో మృతి చెందిన బిక్షమయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని,రూ. 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియో చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని అన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేంతవరకు పోరాటం ఆగదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంతముందు బిక్షమయ్య భౌతికానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం,సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కన్వీనర్ చెరిపోతుల ధనంజయ, చిట్టి మల్ల లింగయ్య, మొదల వెంకటేశం, బి ఆర్ టి యు టౌన్ అధ్యక్షుడు చొప్పరి దశరథ,మున్సిపల్ కార్మికులు కత్తుల సైదులు, రామచంద్రం, నాగరాజు, రాము, గణేష్,వెంకటేష్, నరసింహ, కలమ్మ, అలివేలు, రవమ్మ, ముత్తమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కెవిపిఎస్, విద్యార్థి సంఘాల పోరాట ఫలితమే మెస్ చార్జీల పెంపు ప్రభుత్వ నిర్ణయం పట్ల కెవిపిఎస్ హర్షం

## - బొట్టు శివకుమార్



**చండూర్ అక్టోబర్ 30 (శాసనసభ న్యూస్) :** కేవిపిఎస్, విద్యార్థి సంఘాలు దశల వారిగా సాగించిన పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచిందని కెవిపిఎస్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు కేవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బొట్టు శివకుమార్ బుదవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శివ కుమార్ మాట్లాడుతూ ప్రీ మెట్రిక్ విద్యార్థులు 3 నుంచి 7తరగతుల విద్యార్థులకు 380రూ.లు 8 నుంచి 10 తరగతి విద్యార్థులకు 44ంరూపాయలు,పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు ఇంటర్ నుంచి పీజీ వరకు 600 రూపాయలు పెంచిందన్నారు. ఈ పెంపు పెరిగిన ధరల కనుగుణంగా లేదన్నారు . ప్రీ మెట్రిక్ 3నుండి 7 తరగతుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు 50 రూపాయలు నుండి 175 రూపాయలకు, 8 నుండి 10 తరగతి లకు 75 నుంచి 275 కు పెంచడం పట్ల వారు హర్ష వ్యక్తం చేశారు. విద్యార్థుల మెస్ ఛార్జీలపెంపు కోసం కేవీపీఎస్ దశల వారిగా అధ్యయన యాత్రలు,సర్వే లు, ధర్నా లు నిర్వహించిందన్నారు. సమస్యల పరిష్కారంకోసం విద్యార్థులకు పోరాట మార్గం తప్ప మరో మార్గం లేదన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుంచి విద్యార్థుల మెస్చార్జీలు పెంచలేదు. ఈ ప్రభుత్వం కొంతమేరకైనా విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీలు పెంచడం హర్షనీయమన్నరు.

## డాక్టరేట్ పొందిన కేతావత్ రవీందర్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**దేవరకొండ అక్టోబర్ 30 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** కాకతీయ యూనివర్సిటీలోని పొలిటికల్ సైన్స్ లో డాక్టరేట్ పొందిన కేతావత్ రవీందర్ నాయక్ ను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు,రమావత్ రవీంద్ర కుమార్ గారు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరుపేద కుటుంబంలో జన్మించిన రవీందర్ డాక్టరేట్ సాధించారని అన్నారు.రవీందర్ అన్ని వర్గాలకు సేవ చేస్తూ మరింత ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. డాక్టరేట్ పొందిన రవీందర్ పేద ప్రజలకు, సమాజ శ్రేయస్సుకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## భూషరాజు తిరుపతమ్మ మృతి బాధాకరం రవీంద్ర కుమార్



**దేవరకొండ అక్టోబర్ 30 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** నేరడుగొమ్ము మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు భూషరాజు అనిల్ తల్లి తిరుపతమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం నేరడుగొమ్ము మండలం కొత్తపల్లి గ్రామంలో తిరుపతమ్మ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుపతమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.తిరుపతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ PACS చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, పల్స వెంకటయ్య,అరెకంటి రాములు,కేతావత్ రవీందర్,కుంభం నరేష్,తదితరులు ఉన్నారు.

## సి.ఎమ్.రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేయడం జరిగింది - కొరిమి ఓంకారము



**చండూర్ అక్టోబర్ 30 శాసనసభ న్యూస్):** మునుగోడు నియోజకవర్గం ఎమ్. ఎల్.ఏ. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కోటయ్య గూడెం గ్రామంలో కొంక వెంకన్న సన్నాఫ్ పాపయ్య కి 56000/- రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, మాజీ సర్పంచులు మేకల యాదయ్య, మేకల వెంకన్న , గంట తులసయ్య, యువ నాయకులు కావలి సురేష్, వరికుప్పల యాదగిరి పాల్గొన్నారు.

# బెల్లం పట్టివేత ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**దేవరకొండ అక్టోబర్ 30 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** నేరేడుగొమ్ము మండలం జోదుబాయ్ తండాలో నాటుసారా తయారీకి నల్లబెల్లం సరఫరా అవుతుందనే సమాచారం మేరకు ఎస్ టి ఎఫ్, టీమ్ బుధవారం దాడులు నిర్వహించారు, దాడుల్లో బెల్లంతో పాటు పటికి (అలం) రెండు ఆటోలను ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు, దేవరకొండ ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ ఇన్స్పెక్టర్ బాలరాజ్ టీమ్ దాడులు నిర్వహించి నాటుసారాకు ఉపయోగించే 450 కిలోల నల్లబెల్లం,50 కేజీల అలం,10 లీటర్ల నాటుసారా ను ,జోదుబాయ్ తండా లోకి తీసుకెళ్తుండగా బెల్లం ను పట్టుకున్నారు, హైదరాబాద్ నుండి జోదుబాయ్ తండ కు కారులో వచ్చిన బెల్లంను ఆటోల్లోకి తరలిస్తున్న సమయంలో ఎస్ టి ఎఫ్ టీమ్ బృందం పట్టుకున్నారు, అక్రమంగా బెల్లం తరలిస్తున్న కేతావత్ శ్రీను, కుమార్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు ఎస్ టి ఎఫ్, ఎస్ఐ బాలరాజ్ తో పాటు సిబ్బంది విజయ కృష్ణ, కౌశిక్,యాదగిరి ఉన్నారు, ఎస్ టి ఎఫ్ టీమ్ బృందాన్ని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కమలాకర్ రెడ్డీ,ఎక్సైజ్ సూపర్డెంటెడ్ ప్రదీప్రావు అభినందించారు.

# అంగడిపేట గ్రామంలో ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి



**చండూర్ అక్టోబర్ 30 (శాసనసభ న్యూస్):** అక్టోబర్ 30 పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో ఎస్సీ (మాదిగ) కాలనీలో గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీలో ఉన్న సమస్యలు మోరిలు, సి.సి.రోడ్డు, డ్రెయినేజీ, శ్మశాన వాటిక, కుల వివక్ష గురించి వివిధ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగింది. వివిధ సమస్యలకి అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, మాజీ సర్పంచ్ నల్లగంటీ మల్లేష్, ఇరిగి వెంకటేష్, ఇరిగి రామన్న, ఇరిగి మల్లేశం, ఇరిగి ఆంజనేయులు, ఇరిగి శంకర్, ఇరిగి చరణ్, ఇరిగి రామకృష్ణ, ఇరిగి రాజు, ఇరిగి శివ, కాటేపాక చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సమగ్ర సర్వే పై శిక్షణ కార్యక్రమం





**- సమావేశానికి హాజరైన ఎంపీడీవో, తహసిల్దార్,సిబ్బంది.**

**- రైతు వేదికలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి ద్వారక్**

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 30 :** ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించాలని ప్రభుత్వం అక్టోబర్ 29 న వెల్లడించింది. ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం నాడు ప్రత్యేక అధికారి ద్వారక్ ఆధ్వర్యంలో సూపర్వైజర్లకు, ఎనిమినేటర్స్ కు మండల ఉన్నత అధికారుల సమక్షంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అధికారులు మొత్తం రెండు పార్టీలుగా వివరాలు సేకరించాలన్నారు. కుటుంబ యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు, కుటుంబ వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రతి కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక, ఉద్యోగం, పాధి, రాజకీయ, కులానికి సంబంధించిన వివరాలు అధికారులు సేకరించాలన్నారు. ఈ సర్వేలో కుటుంబ సభ్యులకు సంబంధించిన వ్యక్తిగత వివరాలతో పాటు వారి భూములు, రిజర్వేషన్లు, రాజకీయ నేపథ్య వివరాలను సైతం అధికారులు అడిగి తెలుసుకోవాలన్నారు. ఈసర్వే నవంబర్ 6వ తేదీన మొదలై 13వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రజలు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని ప్రత్యేక అధికారి ద్వారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత,తహసిల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపీ ఓ మల్లికార్జున్ రెడ్డి, ఎంపీ ఎస్ఓ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ

**చండూర్ అక్టోబర్ 30 (శాసనసభ న్యూస్):** నల్గొండ జిల్లా ఎన్.జి. కాలేజీ మైదానంలో ధర్మ సమాజ్ పార్టీ మొదటి ప్లీనర్ కరపత్రాలను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్రం లో బి.సి., ఎస్సీ, ఎస్.టి., మైనారిటీలా నాయకత్వంలో ప్రజల తరుపున ఉన్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అని,కార్యకర్తల సమావేశంలో పార్టీ అధినేత విశారదన్ మహారాజ్ ఆ పార్టీ యొక్క తదుపరి కార్యాచరణను నవంబర్ 3 ప్రకటించనున్నారని పార్టీ నాయకులు మేకల మధు అన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్,సాయి,శంకర్,వినయ్,సుకుమార్ పాల్గొన్నారు.

